# ప్రేమ + ప్రేమ = (-)2యపేస్

వారాల కృష్ణమూర్తి

శ్రీపతి తీక్షణంగా పుస్తకం తిరగేస్తున్నాడు. తిరగేస్తున్నాడంటే చదవడం లేదని కాదు. ఆ పుస్తకాన్ని ఎన్నిసార్లు చదివాడో అతనికే గుర్తులేదు. ఏ పేజీలో ఏముందో అడిగితే తడుముకోకుండా టపీమని చెప్పగలడు. అయినా అతనా పుస్తకాన్ని ఎంతో శ్రద్ధగా చదువుతున్నాడు. అది ఒక నవల. దాని పేరు 'ఆశాజ్యోతి.'

జీతం తీసుకున్నరోజు గుమాస్తాకు కలిగే సంతోషంకన్నా, తల్లి ఒడిలో తలదాచుకునే పసిపాపకు కలిగే ఆనందం కన్నా, పండు వెన్నెల్లో పట్టెమంచంమీద ప్రేయసి ఒడిలో ఓలలాడితే కలిగే సంతృప్తి కన్నా, ఆ పుస్తకం చదివినప్పుడు అతనికి కలిగే తృప్తి గొప్పది.

నడిసముద్రంలో మునిగిపోతున్న వాడికి అందుబాటులో నావ దొరికినంత ఆనందం, కళ్ళు పీల్చుకున్నా కనపడని కారుచీకటిలో చేతికి కొండంత వెలుగునిచ్చేదీపం దొరికినంత సంతోషం, ఆకాశమంత నిస్పృహను దాటను అనుకోకుండా అందలం దొరికినంత తృప్తీ. ఆ పుస్తకం శ్రీపతికి ఇస్తుంది. అందుకే శ్రీపతికి ఆ పుస్తకం అంటే ప్రాణం.

శ్రీపతి మధ్య తరగతి మనిషి. అతని పరిజ్ఞానానికి యూనివర్సిటీ వారు బి. ఏ.లో ఫస్టుక్లాస్ ఇచ్చారు. ఆ డిగ్రీ అతనికి ఓ ప్రైవేట్ కంపెనీలో ఎదుగూ బొదుగూ లేని గుమాస్తా వుద్యోగం సంపాదించి పెట్టింది.

అయిదేండ్ల క్రిందట శ్రీపతికి తల్లి వుండేది. ఇప్పుడామెలేదు. తను పోయిం తరువాత కొడుకు బాగో గులు చూడను ఆమె స్వయంగా ఎన్నికచేసి శ్రీపతిచేత తాళికట్టించిన రాధ వుంది. మొన్న మొన్నటి వరకూ ఆమె రోగంతో పెనుగు లాడిన చేదుగుర్తుల తాలూకుచేసిన అప్పులుండేవి. ప్రస్తుతం మాత్రం శ్రీపతి, అతని జీవితేశ్వరి రాధ, సంసారమంతా ఆవిడే చూసు కుంటుంది.

శ్రీపతి 'ఇవి నావి' అని చెప్పు కోను ఓ నులక మంచం, సొట్టలు పోయిన పాత ట్రంకు పెట్టెలు రెండు, రెండు కంచుగ్లాసులు, నాలుగు సిల్వర్ గ్లాసులు, రెండు సత్తువి వంటపాత్రలు, మూడు మట్టి కుండలు, రెండు సిల్వర్ పళ్ళాలు, మూడు తలగడలు, వాడ


---

**జీవితాన్ని కుదువ పెట్టిన వాడిలా భారంగా నడుస్తున్న శ్రీపతికి 'ఆశాజ్యోతి'లోని నాయకుడు గుర్తొచ్చాడు. దాంతోపాటే కోల్పోయిన ఉత్సాహం, స్థైర్యం తిరిగొచ్చాయి.**

---

ఇద్దరే వున్నారు. ఇద్దరూ తలదాచు కోను ఓ గది అద్దెకు తీసుకుని,వచ్చే రెండువందల్లో, యాభై రూపా యలు అద్దెకే ఇస్తూ, మిగిలినదాంతో నెలంతా గడపాలి.... గడిపేస్తు న్నారు కూడా. ఎలా గడుస్తుందో శ్రీపతికి ప్రతినెలా అనుమానమే! అయినా ఎప్పుడూ ఎలా గడిచి పోతుందని భార్యను అడగలేదు. కానికి పనికిరాని ఒక పాతపరుపు, పనికొచ్చే రెండు చాపలు, ఇవికాక చిల్లరి సామానులు అన్నీకలిపి ఓ పది వున్నాయి.

శ్రీపతికి తన స్థితిగతుల్ని తలుచు కున్నప్పుడల్లా నిరుత్సాహం కలుగు తుంది. తనకు వేరే బ్రతుకుండా అనే అనుమానం, తను చేసుకున్న పాపమేమిటో అర్థంకాని ఆవేదన కలుగుతాయి. ఇతర్లని చూసినప్పు



డల్లా వాళ్ళంతా బాగానే వున్నారే. వాళ్ళు చేసుకున్న పుణ్యం ఏమిటి? తనకీ కర్మ ఏమిటి? చక్కగా చదువుకున్నా తనకు సరైన ఉద్యోగంలేదే.... పక్కింటి సూర్యం స్కూల్ ఫైనల్ రెండు సార్లు తప్పి మూడవ దఫా పొర పాటున పాసయితే నాలుగువందల జీతం వచ్చే ఉద్యోగమా? అంతెందుకు? తన ఆఫీసర్ వెధవకు కడుపు కోస్తే భూతద్దంతో వెతికినా ఒక్క అక్షరం ముక్క కనిపించదు. వాడికి ఎనిమిదివందల జీతం. వాడి జీవితం, జీతం రెండూ తనకన్నా హైక్లాసే.... వాడసలు థర్డ్‌క్లాస్, తను ఫస్ట్‌క్లాస్. ఏమిటో వాడిలో వున్నదీ నాలో లేనిదీ?.... అర్థం కాదు. ఇద్దరూ ఒకే ఇంటర్వ్యూకొచ్చారు. తనకు గుమాస్తాగిరి దొరికింది, వాడికి ఆఫీసర్ గిరి దొరికింది. గత్యంతరం లేక చేరాడు తను....ఇలా సాగిపోయే ఆలోచన

లలో మనసు భారమైనప్పుడల్లా శ్రీపతి 'ఆశాజ్యోతి' నవల చదువుతాడు. ఆ నవల్లో నాయకుడు పేమిలో పుట్టినవాడే. కానీ, జీవితం ఎంత దుర్భరమైనా నిరాశ చెందక జీవితంలో ఎదురైన ఓటమినెల్లా చిరునవ్వుతో ఎదుర్కొని మరింత పట్టుదలగా ముందుకు సాగిపోయి చివరకు లక్షాధికారి అవుతాడు.

ఆ నవల చదువుతున్నంత సేపూ ఆ నాయకుడి పాత్ర జీవితంలో తనదే అనుకుంటాడు శ్రీపతి. చది వింతరువాత తనూ ఎప్పటికైనా గొప్పవాడి నవుతానన్న నమ్మకం అతని ముఖంలో గోచరిస్తుంది. అంతులేని ఆత్మ స్థైర్యం కలుగుతుంది. తనమీద, తన శక్తి సామర్థ్యాల మీద విపరీత మైన నమ్మకం పెరుగుతాయి. ఆ సమయంలో భార్యకు కూడా ధైర్యం చెబుతాడు. ఉల్లాసంగా కబుర్లు చెబుతాడు. భర్తలోని ఆ విశ్వాసం చూసి ....'భగవంతుడా! వారెప్పుడూ ఇలానే వుండేలా చూడు'....అని మనసులోనే ప్రార్థించేది శ్రీపతి భార్య. ఆమె పెళ్ళయిన కొద్ది కాలానికే ఆ నవలకూ భర్తకూ వున్న అనుబంధం అర్థం చేసుకుంది. అది చదివినప్పుడు అతనిలో కలిగే మార్పు గుర్తించింది. అందుకే ఆమెకూ ఆ నవలంటే అభిమానం. భర్త ఎప్పుడు ఆ పుస్తకాన్ని చదువుతున్నా అంతరాయం కలిగించదు.

ఆ రోజు ఆఫీసు పని ముగిసిన తరువాత ఆ నవల చేతికి తీసుకున్నాడు శ్రీపతి. అతనలా ఆఫీసులో చదవడానికి కారణం గత నాలుగు రోజులుగా అతన్ని చీకాకు పరుస్తున్న సమస్య. శ్రీపతి నవల చదవడం పూర్తి చేసి పుస్తకాన్ని మూసి లేచాడు. తన సీట్లోని ఫైల్స్‌ని, పేపర్స్‌ని సర్ది పుస్తకాన్ని చేతబట్టుకుని ఎదురుగా వున్న మేనేజర్ దగ్గరకు వచ్చి....

"సార్! ఓ అరగంట పర్మిషన్ కావాలి. ఈ రోజు కాస్త పనుంది...." అన్నాడు.

ఎప్పుడూ ఆరింటి వరకూ సొంత పనిలా ఆఫీసు పని చేసుకుపోతున్న శ్రీపతి ఆరోజు పర్మిషన్ అడిగేసరికి మేనేజర్ కాదనలేదు. సాటి గుమస్తాలు కొందరు శ్రీపతి పర్మిషన్ అడిగేసరికి ఆశ్చర్యంగా ఒకరి మొహాలొకరు చూసుకుని 'ఏమిటీ విశేషం?' అని మూగ సైగలు చేసుకుంటున్నారు. శ్రీపతి

ఇవేమీ గమనించకుండా బైటకు నడిచాడు.

నడుస్తున్నాడన్న మాటే గాని అతని మనసు మాత్రం గత నాలుగు రోజుల్లో జరిగిన సంఘటనల పైపే పరిభ్రమిస్తుంది.

మాటల సందర్భంలో శ్రీపతి భార్య 'ఈ నెల ఇరవై ఎనిమిదో తేదికి మన పెళ్ళై ఆరు సంవత్సరాలవుతుందికదండీ!' అంది నాలుగు రోజుల క్రిందట. అది విన్న శ్రీపతి నీరుగారి పోయాడు. కారణం- ఆ రోజే అతి కష్టం మీద పది రూపాయలు అప్పు చేసి సరుకు, సరంజామా నిండుకుంటే తెచ్చి పడేశాడు. ఇంక అతని దగ్గర చిల్లర మాత్రం మిగిలింది. అదీ రేపటితో సరి. కనీసం ఆ రోజైనా భార్యను సినిమాకో, షికారుకో, తీసికెళ్ళి ఆనందగా గడప లేని తన అసహాయత మీద శ్రీపతికి అసహ్యం వేసింది. కనీసం ఆ రోజు తృప్తిగా తింటే చాలు.... ఛీ.... వెధవ బ్రతుకు.... 'ఎవరినైనా అడుగుదామా- నెలాఖరులో ఎవరిస్తారు? కాని, చూద్దాం!' అనుకున్నాడు.

ఆఫీసులో సాటి గుమాస్తాలని అడిగాడు. 'లాభం లేదు గురూ!' అన్నారు. మేనేజర్‌ను అడగడమా మానడమా అని తటపటాయించి చివరకు....'సార్! ఓ అయిదు రూపాయలుంటే........' అని అతి కష్టం మీది అడిగాడు. శ్రీపతి మేనేజర్‌ను అడగడం అదే ప్రథమం. మేనేజర్ తన అశక్తతను తెలియచేసి, తనూ శ్రీపతితో పాటు బాధ పడ్డాడు.

శ్రీపతికి ఏం చెయ్యనూ తోచక రెండు రోజులు బాధ పడ్డాడు. మొన్న రాత్రి చికాకు మరీ ఎక్కువై తన 'ఆశాజ్యోతి' చదువుదామని భార్యను ఆ పుస్తకం తెచ్చి పెట్టమన్నాడు. ఆమె యధాలాపంగా ఆ పుస్తకాన్ని వుంచే అరవైపు వెళ్ళింది. మామూలు స్థలంలో ఆ పుస్తకం కనిపించక పోయే సరికి కంగారుగా అరల్లో వెతికింది.

"ఏమిటిరాధా!ఇంతఆలస్యం?" అన్నట్టుంది శ్రీపతి స్వరం.

"ఎక్కడ పెట్టారు....?" వెతుకుతూనే అడిగింది.

"మామూలు చోటే!"

"లేదండీ!" అంటూ గదంతా చూసింది ఎక్కడైనా వుందేమో అని.

శ్రీపతికి అప్పుడు గుర్తుకొచ్చింది తనా పుస్తకాన్ని

ఆఫీసులో పెట్టినట్టు. భార్య వైపు చూశాడు. ఆమె ఇంకా ఆ పుస్తకము కోసం వెతుకుతుంది. వద్దని చెప్పాలను కున్నాడు కానీ, చెప్ప లేక పోయాడు. భారంగా కళ్ళు మూసుకున్నాడు శ్రీపతి. ఓ అర గంట వరకూ ఓపిగ్గా గదంతా వెతికి విసిగిపోయి భర్తవైపు చూసింది రాధ. శ్రీపతి నిద్రలో వున్నాడని తనూ ఓ చాప వేసు కుని ఒరిగింది.

ఆ మరుసటి రోజు అంటే నిన్నటి రోజు శ్రీపతి ఆఫీసుకు బయలుదేరుతుంటే.... "బహుశ ఆఫీసులో మర్చి పోయారేమో చూడండి!" అంది

"సరే!" అని ఆఫీసుకెళ్ళాడు శ్రీపతి. సాయత్రం ఇంటికి వస్తూనే, "పుస్తకం కనిపించిందా?" అంటూ ఆశగా అడిగింది రాధ. శ్రీపతి పెదవి విరుపు చూసి నిరాశతో కృంగి పోయింది. ఆ రోజంతా ఇద్దరూ ముభావంగానే వున్నారు. బిడ్డను కోల్పోయిన తల్లిదండ్రుల్లా ఎవరికివారు మనసులో బాధపడ్డారు. భర్త ఆ పుస్తకాన్ని ఎవరికీ ఇవ్వ డని రాధకు తెలుసు. 'ఎవరైనా అడిగినా.... "సారీ! కావాలంటే ఇక్కడే చదువుకోండి. అది నా ప్రాణం ఇవ్వను".... అనే భర్త ఆ పుస్తకాన్ని ఎక్కడ పెట్టి మరిచిపోయాడో, లేక ఎవరైనా కావాలనే తీసుకున్నారో.... అది ఇంట్లో మాత్రం పోలేదు.' అను కుంది రాధ.

శ్రీపతి ఓ సారి ప్రపంచంలో కొచ్చి చుట్టూ చూశాడు. తనప్పుడే బజారుకొచ్చాడని తెలుసుకున్నాడు. రోడ్డుకు అటూ ఇటూ అంగళ్ళు న్నాయి. ఫుట్ పాత్ మీద తోపుడు బళ్ళ పైన పండ్లు పెట్టుకుని అమ్ము తున్నారు. ఇంకో పదడుగులు వేశాడు శ్రీపతి. అక్కడ పేవ్ మెంట్ మీద పాత పుస్తకాలు పరిచి వున్నాయి. అక్కడ ఆగి పోయాడు శ్రీపతి. పేవ్ మెంట్ మీదున్న పుస్తకాల్ని చూశాడు. డిటెక్టివ్‌లు, నవలలూ, కొన్ని చిన్న తరగతి పిల్లలకు పనికొచ్చే పుస్త కాలూ వున్నాయి. ఆ పుస్తకాల వాడు శ్రీపతి ఏదైనా పుస్తకం కొంటాడేమో అని ఎదురు చూడ సాగాడు. కానీ శ్రీపతికి తన దగ్గ రున్న 'ఆశాజ్యోతి'ని అమ్మేయా లని వుంది. కానీ ఎలా? అమ్మా లంటే అభిమానం అడ్డొస్తుంది. తనిన్నాళ్ళు ఎంతో అప్యాయంగా చూసుకున్న పుస్తకాన్ని అమ్మేయా లనుకున్నప్పుడు శ్రీపతి కడుపులో

ఎవరో దేవినట్టయింది. ఇంకా ఆలస్యం చేస్తే ఎవరైనా వస్తారేమో అని అటూ ఇటూ చూసి, ఎవ్వరూ లేరని నిర్ధారణ చేసుకుని చేతిలోని పుస్తకాన్ని చూపించి. ...."దీన్ని కొంటావా?" అని అడిగాడు.

తనమ్ముదామంటే తనకే అమ్ముతున్నాడే అని నవ్వుకుంటూ ఆ పుస్తకాన్ని తీసుకుని అటూ ఇటూ తిప్పి చూశాడు పుస్తకాల వాడు. పుస్తకం కొత్తగానే వుంది. కాక పోతే అక్కడక్కడా లోపలి పేజీల్లో అండర్లైన్ చేశాడు కొన్ని వాక్యాలను. సరే, తీసుకుందాం అనుకుని "ఎంత?" అని అడిగాడు.

"ఎంతిస్తావ్?" ఎదురు ప్రశ్న వేశాడు శ్రీపతి.

"రెండు రూపాయలిస్తా!"

"ఈ పుస్తకం ఇప్పుడు దొరకదు." 'తెలుసా!' అన్నట్టు చూశాడు శ్రీపతి.

"ఎంత కావాలి?"

"నువ్వే చెప్పు?"

"మూడు....అంతకు మించి ఇవ్వలేను...."

"సరే ఇవ్వు!"

శ్రీపతి మూడు రూపాయలు తీసుకుని పుస్తకాన్ని ఓ సారి తనివి తీరా చూసి ఇచ్చేశాడు.

పాడి ఆవును విధి వశాత్తు అమ్ముకో వాల్సి వచ్చిన రైతు బాధ-

తల కొరివి పెట్టాల్సిన కొడుక్కే తలకొరివి పెట్టాల్సి వస్తే ఆ తండ్రి బాధ -

పరిస్థితుల ప్రభావంతో స్వయంగా కన్న కూతుర్ని వ్యభిచారానికి అప్పగించే తల్లి మూగ బాధ.... ఎంత?....ఇంత అని చెప్ప లేనంత. అంత బాధ పడ్డాడు శ్రీపతి పుస్తకాన్ని అమ్మినందుకు.

జీవితాన్ని కుదువ పెట్టిన వాడిలా భారంగా నడుస్తున్న శ్రీపతికి 'ఆశా జ్యోతి' లోని నాయకుడు గుర్తొచ్చాడు. దాంతో పాటే కోల్పోయిన ఉత్సాహం, ధైర్యం తిరిగొచ్చాయి.

తనూ ఎప్పటికో ఒకప్పటికి గొప్పవాడవుతాడు .... అప్పుడు ఇంటి నిండా 'ఆశాజ్యోతు'లే.... ఎక్కడ పడితే అక్కడ కనిపించేలా 'ఆశాజ్యోతు'లతో ఇల్లంతా నింపేస్తాడు.... ఇలా ఊహించు కుంటూ హుషారుగా పూలకొట్టు

వైపు వెళ్ళి ఓ అర్ధరూపాయికి మల్లెల మాల కొన్నాడు. అటు ప్రక్కనున్న బృందావన్ స్వీట్ హాల్లోకి వెళ్ళి ఓ రూపాయికి కోవా బిళ్ళలు కొని ఇంటిదారి పట్టాడు. దార్లో కిళ్ళీ కొట్టు చూసి రెండు కిళ్ళీలు కట్టించుకుని అర్ధ రూపాయి ఇచ్చాడు. ఇంకా తన దగ్గర రూపాయి వుంది అనుకుని, నడక సాగించాడు.

* * *

తలుపు తాళం చూసి క్షణం సేపు నివ్వెర పోయాడు శ్రీపతి. సాధారణంగా రాధ ఎక్కడికీ వెళ్ళదు. మరి ఈవేళ ఎక్కడి కెళ్ళిందా అని ఆలోచిస్తుండగా పక్కింటావిడ-

...."తాళలు ఇవిగోండి!" అని శ్రీపతికి తాళం చేవి ఇచ్చింది.

శ్రీపతి తాళం తీసి తలుపులు తీశాడు. తనొస్తూనే భార్య కని పించక పోవడంతో కాస్త చికాకు పడ్డాడు శ్రీపతి, మల్లెల మాలనీ, కోవా పాకెట్‌నూ అరలో పెట్టి షర్టు విప్పాడు.

"ఎంత సేపయింది వచ్చి!" అంటూ అడిగింది రాధ వస్తూనే.., వాలకం చూస్తే త్వర త్వరగా నడచి వచ్చినట్టనిపించింది శ్రీపతికి.

"ఎక్కడికెళ్ళావ్?" మామూలు గానే అడిగాడు శ్రీపతి.

"ఎక్కడికీ లేదండీ!" కాస్త బెరుగ్గా అంది.

"మరి ఇక్కడే వున్నావా?" స్వరాన్ని హెచ్చించి ప్రశ్నించాడు శ్రీపతి.

"బజారెళ్ళాను!"

"ఎందుకు?"

"........" మౌనంగా చేతి లోని పుస్తకాన్ని భర్తచేతుల్లో వుంచింది రాధ. అంతవరకూ భార్య చేతిలో పుస్తకం వుందని కూడా గమనించని శ్రీపతి, ఆ పుస్తకం చూసి నివ్వెర పోయాడు. అది తనమ్మిన పుస్తకం! తన 'ఆశాజ్యోతి!!'

"ఎంతకు కొన్నావ్?" తగ్గు స్వరంతో అడిగాడు.

"అయిదు రూపాయలు!.... పక్కింటి పిన్నిగారి నడిగి.... అనలా పుస్తకం కొత్తదే కొందా మనుకున్నా....కానీఎక్కడా దొరక లేదు. చివరకు...."

శ్రీపతికి నోట మాట రాక అలానే వుండి పోయాడు. తను పుస్తకం అమ్మిన సంగతి రాధకు తెలిసి పోయింది....

"ఇదేమిటి?" అడిగింది రాధ అరలోని పాకట్ చూపి.

"ఇవి.... ఇవి.... ఈరోజు...."

నీళ్ళు నములసాగాడు శ్రీపతి.

"ఎందుకండీ! ఇవి లేకపోతే ఈ రోజు గడవదా?" అంది రాధ.

శ్రీపతి మౌనంగా రాధను దగ్గరకు తీసుకున్నాడు. ఇద్దరి కళ్ళలోనూ ఆప్యాయత కరిగి నీరైంది.

శ్రీపతి భార్యను గుండెల్లో దాచుకున్నాడు. 'ఇద్దరూ ఒకరి కోసం ఒకరు జీవితాంతం ఇలానే వుండాలి.... భగవంతుడా! మాకింతే భోగభాగ్యాలు వద్దు. ఈ బ్రతుకు చాలు. కానీ, మమ్మల్ని మాత్రం విడదీయకు....' అని వాళ్ళ మనసులు వేడుకున్నాయి.


## శ్రీ బాలాజీ వైద్యశాల

సెక్స్ స్పెషలిస్టు డా॥ పి. కుమారస్వామి దేవర

మార్వాడి గుడివద్ద, ఫోన్: 551, తెనాలి (ఎ.పి.)

బ్రాంచి: 9-డి, శివాజీ స్ట్రీట్, మద్రాస్-17.

దీర్ఘవ్యాధులకు ఉత్తమ సిద్ధ వైద్యము



హస్తప్రయోగంవల్ల, అతి సంభోగము వలన అంగము చిన్నదై అకస్మాత్తుగా అంగము కృశించుట, శుక్ల నష్టము, నపుంసకత్వము, (ఒక్క డోస్‌తో ఎన్నడూ, కని విని ఎరుగనంత వీర్యస్తంభన కలిగి హాయి నిచ్చును. అసంతృప్తిచెందు స్త్రీ, పురుషులు వాడదగినది-స్పెషలు.) హెర్నియా (గిలక) కుష్టు, బొల్లి, చర్మవ్యాధులకు పోస్టు ద్వారా వైద్యం చేయబడును. వరిబీజము (బుడ్డ), మూత్రవ్యాధులు ఆపరేషన్ లేకుండా నయం చేయబడును. స్వయంగా రండి.

క్షయ, ఉబ్బస వ్యాధులకు వుచిత వైద్యం- రండి.

బ్రాంచీలు:- తిరుపతి, నెల్లూరు, గుంటూర్లలో త్వరలో తెరువబడును.